# ఆచారకాండనుండి నిజమైన దేవునితో సంబంధానికి

నేను ఉత్తర భారతదేశములో. చాల సాంప్రదాయ బ్రాహ్మణ (1) కుటుంబములో జన్మించితిని. నేను నలుగురి పిల్లలలో ఒకదానిని. నాకు ఇద్దరు సహోదరులు మరియు ఒక సహోదరి కలరు. నా తల్లి ఒక గృహిణి. నా చిన్న తనమునుండి హైందవ(2) ధర్మములను, పారంపర్యాచారములను, సాంప్రదాయములను ఖచ్చితముగా ఆచరించుటకు తర్ఫీదు పొందితిని. నేను చాల ఉదయముననే లేచి, మా ఇంటి దగ్గరనున్న నదికి వెళ్ళి, స్నానము చేసి అప్పుడు వేర్వేరు హైందవ దేవుళ్ళు మరియు దేవతలకు పూజలు(3) జరుపుచుండెడిదానిని. హైందవ దేవాలయమును(4) క్రమముగా దర్శించి దేవుళ్ళను సంతోషపరచుటకు కొబ్బరికాయలను అర్పించుచుంటిని. మాకు ఒక పెద్ద ఇల్లు ఉండెడిది మరియు ఆ ఇంటి మధ్యలో ఒక పాము పుట్టయుండెడిది. ఈ పుట్టలో ఒక సజీవ త్రాచు పాము ఉండెడిది. హైందవ నమ్మకము ప్రకారము త్రాచు పాము పవిత్రముగా భావించబడును. కాబట్టి కుటుంబ సభ్యులందరు సజీవ త్రాచు(5) పాము ముందు మంత్రములను(6) మరియు శ్లోకములను(7) వల్లించెడివారు. త్రాచు పాము మా ఇంట్లోనే నివసించి ఒక కుటుంబ సభ్యునిగానున్నందున మేము దానికి భయపడలేదు.

నా చిన్నతనమునుండి, నేనెంతో నిష్ఠగానుండి సంతోషి మాతా అనే పేరుగల హైందవ దేవతకు భక్తిగల ఆరాధికురాలుగా ఉండుటకు నిర్ణయించుకొంటిని. మానవ సంక్షేమముకొరకు మరియు ఐశ్వర్యముకొరకు హైందవ స్త్రీలచే ఈ దేవత ఆరాధించబడుచున్నది. నా శేష జీవితమంతయు ఈ దేవతను ఆరాధించుటకు ప్రతిజ్ఞ చేసితిని. ప్రతి శుక్రవారము ఉపవాసముండుటకును, కొన్ని రకముల ఆహారము తినకుండుటకును ప్రతిజ్ఞచేసి, ఈ దేవతకు అనుదినము పూజచేయుచుంటిని. పూజానంతరము, ప్రసాదము(8) తీసికొని ఆవునకు(9) అర్పించిన తర్వాతనే నేను తీసికొనుచుండెడిదానిని. నా తండ్రి తన ఉద్యోగములో కష్టపడి పనిచేసినాడు. ఉద్యోగమునకు రాజీనామా చేసి ఒక స్వంత వ్యాపారమును పెట్టుకొనుమని ఆయన స్నేహితులు ఆయనకు సలహానిచ్చిరి. ఈ స్వంత వ్యాపారము సాగలేదు మరియు ఆయన తీవ్ర నష్టములను ఎదుర్కొనెను. అతని

స్నేహితులు మనవి చేసినప్పుడు, నా తండ్రి మధ్యతూర్పు ప్రాంతములోగల విదేశములో ఉద్యోగమును వెదకుకొనుటకు ఇల్లు వదలి వెళ్ళెను. ప్రేమాప్యాయతలలో నేను నా తండ్రికెంతో సన్నిహితుడను. ఆయన గృహమును విడిచిన తర్వాత నేను ఆయన లేని వెలితినెంతో అనుభవించాను. నేను నా తండ్రినుండి ఏదైనా సమాచారమును వినుటకు ఎంతో ఎదురుచూచితిని గాని ఆయన మాకు ఏ సమాచారమునూ పంపలేదు. నేను ఎంతో కృంగిపోయి కలవరపడితిని. ఈ సమయములో, నా యింటి దగ్గర నివసించిన కాథలిక్ నన్స్(10) ద్వారా నా జీవితములో మొట్టమొదటి సారిగా యేసుక్రీస్తును గూర్చి వింటిని. నా పెద్ద అక్క అప్పటికే హైందవ నమ్మకము మరియు సాంప్రదాయమును విడిచిపెట్టినది. ఆమె యేసును నమ్మిన తర్వాత, ఆయన ప్రేమను మరియు ఆయన క్షమాపణను అనుభవించినది. ఆమె జీవితము మార్చబడినది. ఆమె చుట్టునున్న ప్రజలందరితో ఆమెకు యేసులోగల నమ్మకాన్ని గురించి బాహాటముగా చెప్పుచుండెడిది. ఆమె యేసులోగల తన విశ్వాసమును గూర్చి నాతో చెప్పినది. వివిధ మీటింగులలో ఇతర క్రైస్తవులను కలిసికొనుటకు తీసికొని వెళ్ళుచుండెడిది. నేను దీనిని ఇష్టపడలేదు. మరియు ఆమె క్రైస్తవ స్నేహితులను అవమానించి కించపరచు చుంటిని. నేను వారిని ఎగతాళి చేసి ఆనందించేదానిని. ఈ క్రైస్తవులు దీనిని గురించి నన్ను ద్వేషించలేదుగాని దానికి బదులుగా వారి ప్రేమను నాకు చూపించిరి. ఒక రోజు ఆ చర్చి పాస్టరుగారు నా కొరకు ప్రార్థన చేసినప్పుడు, నాకు తెలియకుండనే చాల విపరీతముగా ఏడ్చితిని. తరువాత, కొంతమంది ఇతర క్రైస్తవ స్నేహితులు దేవునికి ప్రార్థనచేసి ప్రభువైన యేసును గూర్చి నాకు ఇంకా ఎక్కువగా చెప్పిరి. యేసును గూర్చి మరి ఎక్కువగా తెలిసికొనునట్లు వారు నాకు కొన్ని పుస్తకములు, పత్రికలు మరియు క్యాసెట్లు ఇచ్చిరి. నేను ఒంటరిగా ఉన్నప్పుడు, యేసులో విశ్వాసముంచిన విభిన్న చరిత్రలు కల్గిన అనేకమంది ప్రజల జీవితగాథలను చదివితిని. నేను క్రమముగా యేసునొద్దకు ఆకర్షించబడి యేసే నిజమైన, సజీవుడైన, ప్రేమగల వ్యక్తి అని తెలిసికొన్నాను. నా జీవితములో మొట్టమొదటిసారిగా, నేను పాపిని మరియు యేసుయొక్క క్షమాపణ నాకు అవసరమని నేను తెలిసికొన్నాను. నేను యేసుయొక్క ప్రేమను, క్షమాపణను అనుభవించిన తర్వాత హైందవ దేవతయైన సంతోషిమా ఆరాధనను మరియు మత సంబంధమైన ఆచారములను ఆపివేసితిని. నేను

బైబిలును చదువనారంభించి యేసుకు ప్రార్థించుట మొదలుపెట్టితిని. ఆయనను ఎక్కువగా తెలిసికొని నా అనుదిన జీవితములో ఆయనతో ఈ సంబంధమును అనుభవించుచున్నాను.

యేసు నిజమైనవాడు మరియు నా జీవిత సమస్యలలో నాకు సహాయము చేయునని నేను కనుగొంటిని. ఈ సమయములో నేను అప్పుడే నా బి.ఎస్.సి. నర్సింగ్ మూడవ సంవత్సరము పరీక్షలు వ్రాసి ఫలితము కొరకు వేచియుంటిని. నేను ఒక రెండు మూర్కుల తేడాతో నా పరీక్షలో తప్పిపోయితినని తెలిసి కొనుటకు ఎంతో నిశ్చేష్టురాలినైతిని. నేనెంతో నిరుత్సాహపడి కృంగిపోతిని గాని యేసు చెప్పిన: " మీరు ఆయన (యేసు) రాజ్యమును మొదట వెదకుడి. అప్పుడవన్నియు (విజయము, ఆనందము, ఐశ్వర్యము) మీకు (నాకు) అనుగ్రహించబడును. " అను వాక్యము ద్వారా గొప్పగా ఆదరించబడితిని. నేను దేవుని సన్నిధిని అనుభవించనారంభించితిని మరియు గొప్ప ఆంతరంగిక శాంతిని కలిగియుంటిని. మరియొక సంఘటన, మేము మా ఇంటిని అమ్మివేసి మరియొక పరిసరములో ఇంకొక ఇంటిని అదే ధరకు కనుగొనవలసివచ్చినది. నేను యేసుకు ప్రార్థించితిని మరియు ఆయన నాకు జవాబిచ్చెను. నేను కాలేజి ముగించిన తర్వాత, ఉద్యోగము కొరకు దరఖాస్తు పెట్టితిని. కాని ఏ ప్రభావము వాడకుండ లేక లంచము ఇవ్వకుండా ప్రభుత్వములో ఉద్యోగమును పొందుట చాల కష్టము. ప్రభుత్వ ఉద్యోగమును పొందుటకు దుర్మార్గులైన ఉద్యోగులకు లంచము ఇచ్చుట నాకిష్టము లేదు. నేను ప్రార్థించితిని మరియు నేను కోరుకొనిన ప్రాంతములో ప్రభుత్వ ఉద్యోగమును పొందుటలో యేసు నా ప్రార్థనకు జవాబిచ్చెను.

యేసు ఒక ప్రేమగల భర్త ద్వారా కూడ నన్ను ఆశీర్వదించెను. ఆయనకు కూడ యేసులో నమ్మకముంది. మేము ఒక కుమారుని ద్వారా ఆశీర్వదించబడితిని. మేము మా శేష జీవితములనంతయూ యేసుకొరకు జీవించి, ఆయన ప్రేమను ఇతరులతో పంచుకొనవలెనని ఆశించుచున్నాము.

శ్రీమతి ఎం.కె.
హైదరాబాద్, ఇండియా.

1. బ్రాహ్మణుడు: హిందూ మతములో అత్యున్నత కులమునకు చెందిన పూజారి.
2. హైందవ: హిందూత్వమును అనుసరించేవాడు.
3. పూజ: హైందవ ఆరాధనకు సంబంధించిన ఆచారము.
4. దేవాలయము: హైందవ ఆరాధనా స్థలము.
5. త్రాచు: భయంకరమైన కాటు కలిగిన అత్యంత విషపూరితమైన సర్పము.
6. మంత్రములు: శబ్ద చిహ్నము, ఉచ్ఛారణ.
7. శ్లోకము: హైందవ పద్యపఠనా రూపములోనున్న ఆరాధన.
8. ప్రసాదము: దేవుళ్ళకు అర్పించిన తర్వాత భక్తులకు ఇచ్చే ఆహారము.
9. ఆవు: హిందువులకు పవిత్రమైన జంతువు.
10. కాథలిక్ నన్స్ (సన్యాసినులు) : మత (క్రైస్తవ) సంబంధమైన ప్రతిజ్ఞలు చేసిన తర్వాత దేవుని సేవకొరకు ప్రత్యేకించబడిన జీవితమును జీవించే స్త్రీలు.